"ఎవరు బాబూ ఆయన!"

"రామయ్య అంటారు....లే"

"ఆ బాబా? మా వూరివేపు ఆ బాబంటే ధర్మదాతంటారు?" అవ్యక్తి నవ్వి "వాడి పేరు పెట్టకుండా అచ్చు గుద్దకుండా యెవరి కైనా ఒక గుడ్డ దానం చేసాడా, ఒకస్కూలు కట్టించాడా? నీకేం తెలుసు వాడిసంగతి?— ఒంటిగా ఉండేటప్పుడు చెయ్యిచాపు ఒక దమ్మిడీ విసుర్తాడేమో? పదిమందిలో ఉండగా చెయ్యిచాపు పది రూపాయల కాగితం విసుర్తాడు! దోస్తున్నాడు. ఆపాపం కప్పుకొ నడానికి దానాలు. మనం పిచ్చివాళ్ళం కానీ వాడు పిచ్చివాడు కాడు ముసలోడా?"

అంటుంటే రామయ్యకునోరు పెగల్లేదు. అలా రోడ్డు ప్రక్కన కూర్చుండిపోయాడు. అవ్యక్తి ముందుకు వెళ్ళిపోతుంటే వీధి దీపం వెలుతురో చూసాడు. ఇంకెవరూ కాదు. తన దయాధర్మగుణాల్ని నిండుసభలో పొగిడిన వ్యక్తే యితను.

కొంత సేపయ్యాక లేచాడు. అలా నడిచి పోతున్న వాళ్ళం దరినోచూసాడు. ఎవరినటిగితేయేం చెడ్డచెప్పి పోతారోనని గుండె బితుకుబితుకు మంటోంది. ఈ వూళ్లో అడుగు పెట్టిన దగ్గరనుంచీ పరి చయంన్న వానియిల్లు చూడగానే నడుస్తూ యెంతోదూరం వచ్చే సానని గుర్తుకు వచ్చేసింది.

అవ్యక్తి భోజనం అయ్యాక వాకిట వాలుకుర్చీ వేసుకుని కూర్చొని పద్యాలు వల్లించుకుంటున్నాడు. ఎన్నిసార్లు యితడు తనను సన్మాన పత్రాలతో ఇంద్రుడు, చంద్రుడు అని పొగిడాడు. ఈయన కవి— ప్రజాహృదయానికి ప్రతినిధి — యీయన నోట

